# వ్యక్తిత్వం రూపాంతరం చెందుట

## భక్తితో కూడిన సుగుణాలలో ఆదర్శంగా నిలిచిన యోబు మరియు ఇతరులు

పిల్లలకు బోధించేవారు విధిగా C1b ని చదవాలి

**ప్రార్థన :** "తండ్రీ, నేను మరియు నా మంద క్రీస్తులో ఎదగడానికి ఈ అధ్యయనం సహాయ పడేలా చేయి".


**1. క్రీస్తు వంటి వ్యక్తిత్వాన్ని రూపొందించుకోవడానికి సిద్ధపడు :**

**నేపథ్యం :**

యోబు విపరీతమైన శ్రమలననుభవించాడు. వాటిని బట్టి దేవునితో వాదించాడు. కాని తన విశ్వాసంలో కదలక స్థిరంగా నిలబడ్డాడు.

యోబు నీతిమంతుడు. అయినా సర్వశక్తిమంతుడైన దేవుడు తనదైన విధానంలో మర్మయుక్తంగా పనిచేయడానికి తాను అనుమతించాలని అతడు నేర్చుకోవల్సి వచ్చింది.

యోబు స్నేహితులు అతన్ని తప్పుపట్టారు. కాని ఊరికే తిట్టడంవల్ల ఎవరూ అభివృద్ధి చెందరని దాని వల్ల మనకు తెలుస్తుంది. యోబు స్నేహితులు అతన్ని ఏ విధంగా మంచిగా ఉండమని బోధించారో అలాగే కొంతమంది కాపరులు తమ సంఘంలోని సభ్యులను మంచిగా ఉండమని బలవంతపెడతారు. యోబు స్నేహితులు అతన్ని తిట్టారు. అతనిలో అపరాధ భావన పుట్టించారు. కాని క్రైస్తవులైతే అలా కాకుండా ప్రజలు దేవున్ని తెలుసుకోవడానికి సహాయం చేయాలి. పరిశుద్ధాత్మశక్తితో ఒకరి కొకరు సేవచేసుకోవాలి.



**యోబు గ్రంథం మొదటి అధ్యాయంలో క్రింది సత్యాలు కనుగొనండి.**

ప్రకటన 12:10లో సాతాను "సహోదరుల మీద నేరం మోపువాడు"గా ఎందుకు పిలువబడ్డాడు?

యోబు యొక్క వ్యక్తిత్వాన్ని మరియు విశ్వాసాన్ని పరీక్షించేందుకు ఏమి చేయడానికి దేవుడు సాతానుకు అనుమతినిచ్చాడు?

**2వ అధ్యాయంలో కనుగొనవల్సినవి :**

సాతాను మరిన్ని శ్రమలను యోబు కివ్వడానికి దేవుడనుమతించాడు.

యోబును ఆదరించడానికి వచ్చిన అతని ముగ్గురు మిత్రుల పేర్లు.

**3వ అధ్యాయంలో**

తన పుట్టుక సమయంలో ఏమి జరిగి ఉంటే బాగుండేదని యోబు కోరుకున్నాడు?

**4, 5 అధ్యాయాలలో**

యోబు అనుభవించే శ్రమలకు ఏది కారణమని ఎలీఫజు భావించాడు?

*(జవాబు : యోబు 4:7-8 చదవండి. ఇతరులను విమర్శించి వారికి తీర్పు తీర్చే చాలా మందిలా ఎలీఫజు కూడా యోబు శ్రమలకు అతడు చేసిన పాపమే హేతువని నిర్ధారించాడు. యోబులో ఉన్న ఏదో చెడుతనాన్ని శిక్షించడానికి దేవుడే శ్రమలను పంపాడని అతడు భావించాడు)*

**6-11 అధ్యాయాలలో క్రింది విషయాలు కనుక్కోండి.**

6:21-30లో ఎలీఫజు మాట్లాడిన మాటలను గూర్చి యోబు ఏమనుకొన్నాడు.

8వ అధ్యాయంలో బిల్దదు యోబు ఇచ్చిన జవాబును గూర్చి ఏమనుకొన్నాడు. (2వ వచనము)

9-10 అధ్యాయాలలో యోబు తన జీవితం గూర్చి ఏమాలోచించాడు?

10:20-22లో తన స్నేహితులేమి చేయాలని యోబు కోరుకొన్నాడు?

11వ అధ్యాయంలో యోబు శ్రమలకు కారణం ఏమిటని జోఫరు భావించాడు? (13-15 వచనాలు చూడండి)

యోబు 12:1-3లో యోబు తన ముగ్గురు స్నేహితులిచ్చిన సలహాలను గూర్చి ఏమనుకొన్నారు?

**12-31 అధ్యాయాలలో ఆ నలుగురు వ్యక్తులు తిరిగి వాదించుకొన్నారు**

12:1-3లో యోబు తన ముగ్గురు మిత్రుల సలహాలను గూర్చి ఏమనుకొన్నాడు?

19:23-27 ననుసరించి యోబు యొక్క తుది నిరీక్షణ ఏమిటి?



**38-41 అధ్యాయాలలో** దేవుడు సుడిగాలి ద్వారా మాట్లాడి యోబును క్లిష్టమైన ప్రశ్నలడిగాడు.

38:1-3లో సలహాలిచ్చిన ఆ ముగ్గురు వ్యక్తులను గూర్చి దేవుడేమన్నాడు?

38:4-5లో యోబు అజ్ఞానాన్ని బయటపెట్టడానికి దేవుడు యోబును ఏమడిగాడు?

**32-37 అధ్యాయాలలో** ఎలీఫజు కనిపిస్తాడు. 32:3-10లో ముగ్గురు పెద్దవారిమీద అతనికెందుకు కోపం వచ్చింది?

**42వ అధ్యాయం** అంతిమ ఫలితాన్ని తెలుపుతుంది.

42:1-6 యోబు తన్నుతాను ఏ విధంగా భావించాడు? మారిన తన దృక్పథం గూర్చి ఏమనుకున్నాడు?

42:7-8లో దేవుడు ముగ్గురు పెద్దవారిపై ఎందుకు కోపించాడు? వారినేం చేయమన్నాడు?

42:10-17లోని అంతిమ ఫలితాలేవి?

**1 పేతురు 1:3-9లో** క్రీస్తు కొరకు శ్రమపడడంవల్ల కలిగే అనేక ఫలితాలను చూడండి.

**2. వారమంతా చేయవల్సిన కార్యక్రమాలను రూపొందించుకొండి.**

తమ పాపాలను దేవుని ఎదుట ఒప్పుకొని ఆయన యొక్క అద్భుతమైన రూపాంతరపర్చగల శక్తి ద్వారా తమను మార్చుమని ప్రార్థించాలని మీ సభ్యులకు చెప్పండి.

**3. ఆరాధన సమయం కొరకు మీ తోటివారితో కలిసి కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

దావీదు సౌలును క్షమించిన విషయాన్ని తెలిపే నాటికను ప్రదర్శించేలా పిల్లలను ప్రోత్సహించండి. ఆ సందర్భాన్ని గూర్చిన ప్రశ్నలను కూడ వారు తయారుచేసుకోవచ్చు.

యోబు కథలో ముఖ్యమైన అంశాలను నాటికగా ప్రదర్శించండి. మీరు తెలుసుకున్న విషయాలను గూర్చి ప్రశ్నలడగండి.

ఈ విషయాలను చర్చించడానికి చిన్నచిన్న గుంపులుగా ఏర్పడండి. ప్రార్థించండి. కార్యక్రమ ప్రణాళికలను తయారు చేసుకొండి. ఒకరికొకరు సాయపడండి.



గలతీ 5:22–23 కంఠస్థం చేయండి.

**ప్రభురాత్రి భోజనం పరిచయం** చేయడానికి యోబు తనకు సలహాలనివ్వడానికి వచ్చిన వారికొరకు ఏ విధంగా రక్తబలిని అర్పించాడో చెప్పండి. యోబు 42:7–8 చదవండి. క్రీస్తు రక్తం కూడ మన అవమానకరమైన ప్రవర్తనను మరుగుచేస్తుందని వివరించండి.

వాక్యానుసారమైన జీవన విధానాన్ని వివరించండి.

- దైవికమైన స్వభావాన్ని రూపొందించుకోవడం వాక్యానుసారంగా ఒక సామూహిక కార్యక్రమం. మనం దానిని ఒంటరిగా చేయలేం.
- మనం ప్రేమతో ఒకరికొకరం సహాయపడగులుగునట్లు పరిశుద్ధాత్ముడు మనకు ఆత్మ వరాలనిస్తాడు. (1 కొరింథీ. 12&13 అధ్యా.)
- మనం క్రీస్తు శరీరంలో భాగంగా ఉండి ఇతరులకు సేవచేసినప్పుడు మన స్వభావంలో, వ్యక్తిత్వంలో ఎదుగుతాం. ఉదా : తాగుడుకు బానిసలైన వారికి సహాయపడడం ద్వారా ఆ అలవాటున్నవారు దాని నుండి తేలికగా బయటపడతారు.

కొంతమంది జంతువులలో సాధారణంగా కనబడే మంచి లక్షణాలను చెడు లక్షణాలను ప్రదర్శిస్తారని వివరించండి :

| **కొంత మంది క్రింది జంతువులను పోలి ఉంటారు** ➔ | **వారు పరిశుద్ధాత్మన్ని అలక్ష్యం చేసినప్పుడు** | **వారు పరిశుద్ధాత్మతో నింపబడినప్పుడు** |
|---|---|---|
| శక్తిగల ఎద్దులు ఉదా: పౌలు  | స్తెఫనును రాళ్ళతో కొట్టి చంపే విషయంలో పౌలు స్వయంగా పాల్గొన్నాడు. అతడు విశ్వాసులను హింసించాడు. | పౌలు ఆ తర్వాత అనేక సంఘాలను కట్టాడు. నాయకులను తయారుచేశాడు. సువార్తను అనేక సంస్కృతుల వారికి అందించాడు. |
| మొరిగే కుక్కపిల్లలు ఉదా: పేతురు  | చాలాసార్లు పేతురు తొందరపడి మాట్లాడాడు. యేసు మరణించాలన్న ప్రణాళికను వ్యతిరేకిం చాడు. చివరికి ఆయననే ఎరుగనన్నాడు. | ఆ తర్వాత గొప్ప శక్తితో పేతురు యేసును ప్రకటించాడు. అనేకులను విశ్వాసంలోకి నడిపించాడు. |
| దూరదృష్టిగల గద్దలు ఉదా : దావీదు  | దావీదు అతిశయించి తన సైన్యాన్ని లెక్కించాడు. ఫలితంగా తెగులు వారిని కబళించింది. అతడు ఊరియా భార్యను మోహించాడు. | దావీదు చక్కని కీర్తనలు వ్రాశాడు. నూతన దేవాలయానికి ఏర్పాట్లు చేశాడు. శాశ్వత రాజ్యం విలసిల్లుతుందని నమ్మాడు. |
| స్థిరంగా పనిచేసే గుర్రాలు ఉదా : యోబు  | తాను అంతగా శ్రమలననుభవించడానికి ఎందుకు అనుమతించావని అతడు దేవున్ని ప్రశ్నించాడు. ఆయనతో చాలా వాదించాడు కూడ. | అయినా యోబు తన శ్రమ అంతటిలో దేవుని యందు స్థిరంగా విశ్వాసముంచాడు. తానావిధంగా ప్రశ్నించినందుకు పశ్చాత్తాపపడ్డాడు. |

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net